క్లుప్తంగా

4వ తరగతి ఉద్యోగుల కార్యవర్గం ఎన్నిక



ప్రమాణ స్వీకారం చేస్తున్న కార్యవర్గ సభ్యులు

రాజమహేంద్రవరం సిటీ: నాలుగో తరగతి ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి నిత్యం ప్రభుత్వంతో ఏపీజేసీ ద్వారా సంప్రదింపులు జరుపుతున్నామని ఆల్ ఏపీ 4వ తరగతి ఉద్యోగుల సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎస్.చంద్రశేఖరరావు తెలిపారు. నగరంలోని ఏపీ ఎన్‌జీఓ హోంలో ఆదివారం నగర ఉద్యోగులు నూతన కార్యవర్గ ఎన్నికలు నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రశేఖరరావు మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో పనిచేస్తున్న ఆఫీసు సబార్డినేట్‌లను స్వీపర్, వాచ్‌మెన్ పోస్ట్‌ల్లో నియమించాలనే 143 జీఓను తక్షణమే ఉపసంహరించుకోవాలన్నారు. పార్ట్ టైమ్ కంటింజెంట్ స్వీపర్లకు జీతాలు తక్షణమే చెల్లించాలన్నారు. అనంతరం కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఎస్.వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శిగా వెంకటరమణ, కోశాధికారిగా భీమరాజు, సహాధ్యక్షుడిగా శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులుగా దుర్గాప్రసాద్, మణికంఠ ఎన్నికయ్యారు. కార్యక్రమంలో ఏపీజేఏసీ కార్యదర్శి వేణుమాధవరావు పాల్గొన్నారు.

ఏకగ్రీవంగా ఎన్నిక

ప్రకాశం నగర్: ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా వాలీబాల్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశం, నూతన కార్యవర్గ ఎన్నికలు ఆదివారం స్థానిక వైఎంవీఏ హాల్లో జరిగాయి. ఎన్నికల రిటర్నింగ్ అధికారిగా కె.విజయ్ చందర్ వ్యవహరించారు. సంఘం అధ్యక్షుడిగా అల్లూరి రామరాజు, కార్యదర్శిగా కె.యశ్వంత్, ఉపాధ్యక్షుడిగా వై.బాల వెంకటేశ్వరరావు, కోశాధికారిగా టి.సత్యనారాయణ, సంయుక్త కార్యదర్శిగా లంక జార్జి, కార్యవర్గ సభ్యుడిగా సీహెచ్ శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ ఎన్నికలకు పరిశీలకులుగా రాష్ట్ర సంఘం తరపున కేవీఎస్ రాజు, జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ తరపున కె.పద్మనాభం, జిల్లా క్రీడాప్రాధికారిక సంస్థ నుంచి నాగేంద్ర వ్యవహరించారు.

ఉత్సాహంగా ఎడ్లబళ్ల పోటీలు



ప్రథమ స్థానంలో నిలిచిన నూనె రామసూర్యకు ట్రోఫీని బహూకరిస్తున్న దృశ్యం

రాజానగరం: మండలంలోని సంపత్‌నగరంలో ఆదివారం జిల్లాస్థాయి ఎడ్లబళ్ల పోటీలు ఉత్సాహంగా జరిగాయి. నామవరం, సంపత్ నగరం, కోలమూరు, కడియం, తోకలంక, సీతారామపురం, మూలస్థానం నుంచి 14 జతల ఎడ్లబళ్లు ఈ పోటీలో పాల్గొన్నాయి. ఈ పోటీలను వైఎస్సార్ సీపీ మాజీ కన్వీనర్ మందారపు వీర్రాజు ప్రారంభించారు. గ్రామ దేవత గంటాలమ్మ పేరున ఈ పోటీలను ఏటా నిర్వహిస్తుంటారని సర్పంచ్ పెంటగట్ల రామకృష్ణ తెలిపారు. పోటీలలో నూనె రామసూర్య (సీతారామపురం), గెడ్డం ప్రసాద్ (తోకలంక), గోపు రామారావు (మూలస్థానం) ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ నల్లా దుర్గాప్రసాద్, ఎంపీటీసీ సభ్యుడు యాళ్ల సదానంద కిషోర్, మాజీ ఎంపీటీసీ సభ్యులు నక్కా రాజబాబు, లంక అమ్మిరాజు, కమిటీ మెంబర్ చిలకలపూడి ఆంజనేయులు, యాళ్ల రాంబాబు, పెంటగట్ల పుల్లయ్య, లంక రామకృష్ణ పాల్గొన్నారు.

వైభవంగా పోలేరమ్మ తీర్థం

రాజానగరం: భూపాలపట్నంలో గ్రామదేవత పోలేరమ్మ జాతర, తీర్థమహోత్సవాలు వైభవంగా జరిగాయి. శనివారం జరిగిన జాతరలో స్థానిక ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు జక్కంపూడి రాజా పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.

పాఠశాల వార్షికోత్సవం

బిక్కవోలు: సృజనాత్మక వెలుగు తీసేందుకు వార్షికోత్సవాలు అని ఏఎంసీ మాజీ చైర్మన్ జంగా వీర వెంకటసుబ్బారెడ్డి అన్నారు. బిక్కవోలులో జరిగిన ఓ ప్రైవేటు పాఠశాల వార్షికోత్సవం ఆయన పాల్గొని మాట్లాడారు.

IndusInd Bank - CFD
COMMERCIAL VEHICLES FOR SALE
1) MAHINDRA 575 BIC LT RCR PTO OIB POWER ST AP05 DJ 8133
2) TAFE MF 241 PD 599 AP39 JF 9757
3) ITL DI 74042 TRACTOR AP39 TC 4756
4) MAHINDRA 475 DI BP MKM OIB WL LT WITH BS 3A ENGINE AP05 DH 5119
5) ITL DI 74042 TRACTOR AP39 UB 4525
6) M & M 575 XP PLUS 50 HP AP39 UC 3904
7) SONALIKA 42 RX SIKANDAR 4 WD 42 HP AP39 UD 8027
8) MAHINDRA 575 DI BP MKM OIB WL BS 3A SOUTH AP16 TF 2074
9) KUBOTA MU 4501 45 HP VT AP39 UG 8890
10) KUBOTA ROTARY KRM 180 FOR 45 HP TRACTOR
Cell : 91775 69789
Door No. 12-9-1, 2nd Floor, Beside Hotel Havelli Dakh, Opp. Town Hall, KAKINADA.

కందుకూరి ఆశయసాధనకు కృషి

- ఎంపీ భరత్ రామ్
- ఘనంగా వీరేశలింగం జయంత్యుత్సవం
- నివాళులర్పించిన ఎమ్మెల్యే జక్కంపూడి రాజా



కందుకూరి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఎంపీ భరత్ రామ్



వీరేశలింగం దంపతుల సమాధికి పుష్పాంజలి ఘటిస్తున్న ఎమ్మెల్యే జక్కంపూడి రాజా

సీటీఆర్ఐ: సంఘ సంస్కర్త, స్త్రీజనోద్ధారకుడు, నవయుగ వైతాళికుడు కందుకూరి వీరేశలింగం పంతులు ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎంపీ మార్గాని భరత్ రామ్ పిలుపునిచ్చారు. కందుకూరి 175వ జయంతి సందర్భంగా ఆదివారం నగరంలోని ఆనంద గార్డెన్స్‌లో గల వీరేశలింగం దంపతుల సమాధులకు ఎంపీ భరత్‌రామ్, వైఎస్సార్ సీపీ సిటీ అధ్యక్షుడు అడపా శ్రీహరి తదితరులు పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఎంపీ భరత్‌రామ్ మాట్లాడుతూ కందుకూరి వీరేశలింగం పంతులు ఆనాటి సాంఘిక దురాచారాలను ధైర్యంగా ఎదుర్కొన్నారన్నారు. ఎందరో మహిళల జీవితాల్లో వెలుగులు నింపిన మహోన్నతుడు కందుకూరి అని కొనియాడారు. నగరంలోని ఆర్ట్స్ కళాశాల మాదిరిగా కందుకూరి డిగ్రీ కళాశాలను కూడా యూనివర్సిటీ స్థాయికి తీసుకురావాలన్నదే తన లక్ష్యమని, తప్పక ఆదిశగా కృషి చేస్తానని తెలిపారు. అనంతరం పలువురు పేద విద్యార్థులకు, మహిళలకు వస్త్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో హితకారిణి సమాజం అసిస్టెంట్ కమిషనర్ విజయలక్ష్మి, చైర్ పర్సన్ కాశి మునికుమారి, డైరెక్టర్లు ఉల్లూరి రాజు, ఆదిలక్ష్మి, సరితా రాణి, వార్డు ఇన్‌చార్జి కుక్కా తాతబ్బాయి, పాలిక శ్రీను, మార్గాని సురేష్, అన్నపూర్ణ రాజు, నక్కా నగేష్, బళ్లా శ్రీనివాస్ పాల్గొన్నారు.

స్ఫూర్తిప్రదాత

రాజమహేంద్రవరం సిటీ: స్త్రీవిద్య కోసం ఉద్యమించిన కందుకూరి వీరేశలింగం పంతులును స్ఫూర్తిగా తీసుకుని యువత ముందుకు సాగాలని వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు, రాజానగరం ఎమ్మెల్యే జక్కంపూడి రాజా అన్నారు. ఆదివారం స్థానిక వై.జంక్షన్ ఆనంద్ గార్డెన్స్‌లో దేవదాయ, ధర్మాదాయశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కందుకూరి వీరేశలింగం శత వసంత అమృతోత్సవ జయంతి వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. కందుకూరి దంపతుల సమాధులకు పుష్పాంజలి ఘటించారు. అలాగే నివాళులర్పించిన వారిలో డీసీసీబీ చైర్మన్ ఆకుల వీర్రాజు, వైఎస్సార్ సీపీ రూరల్ కోఆర్డినేటర్ చందన నాగేశ్వర్ ఉన్నారు.

కలియుగ వైతాళికుడు కందుకూరి

రాజమహేంద్రవరం రూరల్: మూఢనమ్మకాలపై యుద్ధం ప్రకటించిన కందుకూరి వీరేశలింగం పంతులు కలియుగ వైతాళికుడు అని గెజిటెడ్ హెచ్‌ఎం ఎ.ఈశ్వరి అన్నారు. బొమ్మూరులోని జీపీఆర్ హైస్కూల్లో కందుకూరి జయంతి ఘనంగా నిర్వహించారు. ముందుగా వీరేశలింగం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

జన్మగృహం వద్ద..


సీటీఆర్ఐ: కందుకూరి వీరేశలింగం పంతులు జన్మగృహం వద్ద ఆయన విగ్రహానికి పురమందిర ట్రస్టీ అసదుల్ అహ్మద్, పురావస్తుశాఖ లైబ్రేరియన్ ఎండీ మూస, శిరం భోగేశ్వరరావు, వెంకటేష్ తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

ఎస్‌కేఆర్‌లో..

కంబాలచెరువు: కందుకూరి రాజ్యలక్ష్మి ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో వీరేశలింగం పంతులు జయంతి ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రాఘవ కుమారి మాట్లాడుతూ మహిళలకు గుర్తింపులేని ఆకాలంలోనే బాలికా విద్యను వీరేశలింగం ప్రోత్సహించారన్నారు. అనంతరం అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినులు వీరేశలింగం దంపతుల ఘాట్‌కి వెళ్లి పూలమాలలు వేసి నివాళులర్పించారు.



కందుకూరి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న అహ్మద్ తదితరులు



నృత్యరూపకంలోని ఓ సన్నివేశం

అలరించిన ఖడ్గధారి కందుకూరి

ప్రకాశం నగర్: కందుకూరి వీరేశలింగం జయంతిని పురస్కరించుకుని ఆదివారం సాయంత్రం స్థానిక వెంకటేశ్వర ఆనం కళాకేంద్రంలో అభ్యుదయ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో ప్రదర్శించిన సంస్కరణోద్యమ ఖడ్గధారి కందుకూరి అనే సంగీత నృత్య రూపకం ప్రేక్షకులను అలరించింది. కందుకూరి వీరేశలింగం జీవితంలోని పలు కీలక ఘట్టాలను కళాకారులు ఎంతో అద్భుతంగా ప్రదర్శించారు. సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆఫ్ రాజమహేంద్రవరం, ప్రజాశక్తి తెలుగు దినపత్రిక, విద్యార్థి, యువజన, మహిళా, ఉపాధ్యాయ, కార్మిక, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఈ ప్రదర్శన ఏర్పాటు చేశారు. ముందుగా కందుకూరి వీరేశలింగం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నృత్య రూపకం రచయిత దేవేందర్, ఎస్‌కేవీటీ పూర్వ విద్యార్థి నాయకుడు టి.అరుణ్, సభాధ్యక్షుడు బి.పవన్ ప్రసంగించారు. కార్యక్రమంలో ఎం.విజయగౌరి, బి.రాజులోవ, ఎ.షరీఫ్, చిలుకూరి శ్రీనివాస్ పాల్గొన్నారు.

సహృదయ ఫౌండేషన్ ఏర్పాటు అభినందనీయం

ప్రకాశం నగర్: బీసీ నాయకుడిగా బడుగు, బలహీన వర్గాల కోసం మరుకుర్తి దుర్గాయాదవ్ అందించిన సేవలు చిరస్మరణీయమని, వారి సోదరులు రవియాదవ్, నరేష్ యాదవ్ సహృదయ ఫౌండేషన్ పేరుతో సేవాసంస్థ ఏర్పాటు చేయడం అభినందనీయమని వక్తలు కొనియాడారు. స్థానిక మున్సిపల్ కాలనీ పార్కులో ఆదివారం మరుకుర్తి దుర్గాయాదవ్ మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్‌ను వైఎస్సార్ సీపీ పీఏసీ సభ్యురాలు జక్కంపూడి విజయలక్ష్మి, డీసీసీబీ చైర్మన్ ఆకుల వీర్రాజు, రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి ఆదిరెడ్డి వాసు ప్రారంభించారు. నరేష్ యాదవ్, రవి యాదవ్ మాట్లాడుతూ క్రీడాకారులను ప్రోత్సహించాలన్న ఉద్దేశంతో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నామన్నారు. మ్యాచ్‌లు వచ్చేనెల 5వ తేదీ దుర్గాయాదవ్ జయంతి వరకూ జరుగుతాయన్నారు. మొత్తం 40 టీమ్‌లు పాల్గొంటున్నాయని, మే 5న సేవా కార్యక్రమాలతో పాటు టోర్నమెంట్ విజేతలకు బహుమతుల ప్రదానం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు యిన్నమూరి శ్రీరామచంద్రమూర్తి (రాంబాబు), బొంత శ్రీహరి, బీజేపీ నాయకురాలు నర్సిపల్లి హారిక, వైఎస్సార్ సీపీ నాయకులు నక్కెళ్ల బాబూరావు, కొర్నాని అనుయాదవ్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు నరవ గోపాలకృష్ణ, ఇన్నీసుపేట బ్యాంక్ చైర్మన్ కోళ్లబాబు పాల్గొన్నారు.



క్రికెట్ టోర్నీ ప్రారంభోత్సవంలో పాల్గొన్న జక్కంపూడి విజయలక్ష్మి

పేదలకు అండగా కేశవభట్ల ట్రస్ట్

రాజమహేంద్రవరం రూరల్: పేదవర్గాలకు ఉచిత వైద్యసహాయం అందించేందుకు కేశవభట్ల చారిటబుల్ ట్రస్ట్ నిరంతరం సిద్ధంగా ఉంటుందని ట్రస్ట్ చైర్మన్ కేశవభట్ల శ్రీనివాసరావు అన్నారు. బొమ్మూరు కొత్తపేటలోని బత్తిన సుబ్బారావు కమ్యూనిటీ హాల్లో ఆదివారం దంత, కంటి వైద్యశిబిరం నిర్వహించారు. పరమహంస యోగానంద నేత్రాలయ, లతాస్ డెంటిస్ట్ అండ్ డాంటిస్ట్ హాస్పిటల్ సహకారంతో వైద్య పరీక్షలు నిర్వహించినట్లు శ్రీనివాసరావు తెలిపారు. ఆయన మాట్లాడుతూ రాజమహేంద్రవరం సిటీ, రూరల్ నియోజకవర్గాల్లో ప్రతినెలా మెగా వైద్య శిబిరం నిర్వహించేందుకు ప్రణాళిక సిద్ధం చేశామన్నారు. కంటి, దంత వైద్యశిబిరంలో పరీక్షలు జరిపి, అవసరమైన వారికి మందులు పంపిణీ చేశామన్నారు. ఈనెల 23వ తేదీ ఆదివారం బత్తిన సుబ్బారావు కమ్యూనిటీ హాల్లో కళ్లజోళ్లు అందజేస్తామన్నారు. మాజీ సర్పంచ్ మత్సేటి శివప్రసాద్, ట్రస్ట్ సభ్యులు ఎస్‌జే చంద్రన్, చిటికెన రమణ, రైల్వే సీటీఐ సుంకర చంద్రమౌళి, రైల్వే టీటీఐలు కునిశెట్టి సతీష్, లంకలపల్లి కిరణ్, మెహర్ విద్యాసాగర్, సైపరాజు ఫణీంద్ర బాబు పాల్గొన్నారు.



కంటిశిబిరాన్ని పర్యవేక్షిస్తున్న కేశవభట్ల శ్రీనివాసరావు, మత్సేటి ప్రసాద్

పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- వైఎస్సార్ సీపీ కోఆర్డినేటర్ చందన నాగేశ్వర్
- ధవళేశ్వరంలో జగనన్నే మా భవిష్యత్తు

ధవళేశ్వరం: పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని వైఎస్సార్ సీపీ రూరల్ కో ఆర్డినేటర్, ఆంధ్రప్రదేశ్ గ్రీనింగ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ చైర్మన్ చందన నాగేశ్వర్ అన్నారు. ధవళేశ్వరం సచివాలయం–2 పరిధిలోని కొత్తపేటలో ఆదివారం సాయంత్రం జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమాన్ని ఆయన నిర్వహించారు. తొలుత బస్టాండ్ సెంటర్‌లోని రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం సచివాలయం కన్వీనర్లు, గృహసారథులు, వలంటీర్లతో కలిసి చందన నాగేశ్వర్ ప్రతిఇంటికి వెళ్లి లబ్ధిదారులతో మాట్లాడారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించి, స్థానికంగా ఉన్న సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అర్హులందరికీ సంక్షేమ పథకాలను పారదర్శకంగా అమలు చేయడం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌కు మాత్రమే సాధ్యమైందన్నారు. సచివాలయం 2 కన్వీనర్లు తలారి వరప్రసాద్, పేర్ల దుర్గాప్రసాద్ (బాసి), పసుపులేటి దేవి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ దండగల మరిడయ్య, వక్ఫ్‌బోర్డు డైరెక్టర్ షబ్బర బాషా, పెయ్యల రాజేష్, వైఎస్సార్ సీపీ నాయకులు విప్పర్తి కుమార్, రేగుళ్ల రాజు, మెండా రాజేష్, వెంకటగిరి, దేవదాసి రమేష్, బర్రి సుబ్బారావు, సత్తిబాబు, మైలపల్లి పోలీస్, కుంది స్వామి, పులిదిండి చంటి, కారిపల్లి కమలాకర్, దాసరి ధర్మ, పౌరోజు చిరంజీవి పాల్గొన్నారు.



ధవళేశ్వరంలో ఇంటికి స్టిక్కర్ అతికిస్తున్న లబ్ధిదారులు, కోఆర్డినేటర్ చందన నాగేశ్వర్

ఘనంగా అంబేడ్కర్ జయంత్యుత్సవం

రాజమహేంద్రవరం రూరల్: బొమ్మూరులోని అంబేడ్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఆదివారం మధ్యాహ్నం భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతిని వైభవంగా నిర్వహించారు. ముందుగా రాజవోలు రోడ్డులోని అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి జయంతి ఉత్సవాల ర్యాలీని ప్రారంభించారు. తప్పెటగుళ్లు, గరగ కళాకారులతో రాజవోలు రోడ్డు నుంచి 220 కేవీ సబ్‌స్టేషన్ వద్దకు ర్యాలీ చేరుకుంది. అక్కడ వైఎస్సార్ సీపీ రూరల్ కోఆర్డినేటర్, ఏపీగ్రీనింగ్అండ్‌బ్యూటిఫికేషన్ చైర్మన్ చందన నాగేశ్వర్ పాల్గొని, అంబేడ్కర్ విగ్రహానికి పుష్పాంజలి ఘటించారు. అనంతరం ర్యాలీ మురళీకొండ మీదుగా పాతపేట, కొత్తపేట, వెంకటగిరి కొండపైకి చేరుకుంది. బొమ్మూరు ఇన్‌స్పెక్టర్ ఆర్.విజయకుమార్, ఎస్సై శివాజీ, జగన్‌మోహన్, సిబ్బంది బందోబస్తు నిర్వహించారు.



బొమ్మూరులో 220 కేవీ సబ్‌స్టేషన్ వద్ద అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న చందన నాగేశ్వర్

అల్లా చూపిన మార్గంలో నడవాలి

రాజమహేంద్రవరం సిటీ: అల్లా చూపిన మార్గంలో మానవాళి ముందుకు నడవాలని ఎంపీ మార్గాని భరత్‌రామ్, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు, రాజానగరం ఎమ్మెల్యే జక్కంపూడి రాజా, రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి ఆకాంక్షించారు. ఆదివారం నగరంలోని బిలాల్ మస్జిద్ అండ్ షాదీఖానా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇఫ్తార్ విందులో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముస్లింలకు రంజాన్ మాస శుభాకాంక్షలు తెలిపారు. ఎంపీ భరత్‌రామ్ మాట్లాడుతూ ఇఫ్తార్ విందులతో మతసామరస్యం, స్నేహభావం పెరుగుతుందన్నారు. ఎమ్మెల్యే జక్కంపూడి రాజా మాట్లాడుతూ ముస్లింల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి మాట్లాడుతూ క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మికతకు రంజాన్ ప్రతీకగా నిలుస్తుందన్నారు. కార్యక్రమంలో జిల్లా వక్ఫ్‌బోర్డ్ చైర్మన్ ఆరిఫ్, వైఎస్సార్ సీపీ నగర అధ్యక్షుడు అడపా శ్రీహరి, మాజీ కార్పొరేటర్లు పోలు విజయలక్ష్మి, బొంత శ్రీహరి, నక్కా శ్రీనగేష్, ముస్లిం ఐక్యవేదిక నాయకులు హబీబుల్లా ఖాన్, బిలాల్ మస్జిద్ కమిటీ అధ్యక్షుడు అల్లాఉద్దీన్, ఉపాధ్యక్షుడు షేక్ రబ్బానీ, షేక్ అహ్మద్ అన్సర్, అబ్దుల్ సుభాన్, ముస్తఫా షరీఫ్ రబ్బానీ, అల్లావుద్దీన్ షరీఫ్ పాల్గొన్నారు. అలాగే గోదావరి గట్టు శేషయ్య మెట్ట మస్జిద్ జేహారా మసీదులో మీర్జా మౌలాఅలీ (డాక్టర్ అలీ) ఆధ్వర్యంలో నిర్వహించిన ఇఫ్తార్ విందులో ఎంపీ భరత్‌రామ్ పాల్గొన్నారు.



ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎంపీ భరత్‌రామ్, ఎమ్మెల్యేలు రాజా, బుచ్చయ్య చౌదరి

గాదరాడలో రూ.6.5 కోట్లతో అభివృద్ధి పనులు

- ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు జక్కంపూడి రాజా
- ఉత్సాహంగా గడపగడపకూ..

మధురపూడి: కోరుకొండ మండలం గాదరాడలో రూ.6.5 కోట్లతో అభివృద్ధి పనులు నిర్వహిస్తున్నట్టు ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు జక్కంపూడి రాజా అన్నారు. ఆ గ్రామంలో ఆదివారం గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జక్కంపూడి రాజా మాట్లాడుతూ రాజానగరం నియోజకవర్గం అభివృద్ధికి చిరునామాగా మారిందన్నారు. గాదరాడను మోడల్ విలేజ్‌గా తీర్చిదిద్దుతానన్నారు. గ్రామాల్లో మౌలిక వసతులు కల్పిస్తున్న ఏకైక ప్రభుత్వం తమదేనన్నారు. దానిలో భాగంగానే మంచినీటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకున్నట్టు తెలిపారు. గ్రామంలో సచివాలయాలు, ఆర్‌బీకే, హెల్త్‌సెంటర్లు, ఏర్పాటుచేశామన్నారు. గతంలో అభివృద్ధి పనుల నిర్వహణకు కొందరు అడ్డుతగిలేవారన్నారు. ఆ వ్యక్తులు పార్టీ నుంచి బయటకు వెళ్లడంతో అభివృద్ధి కార్యక్రమాలకు అడ్డుండదని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. పార్టీ మండల కన్వీనర్ అడపా కనకరాజు, సర్పంచుల సమాఖ్య మండల అధ్యక్షుడు కడియాల పాపారావు, హరిబోలు చినబాబు పాల్గొన్నారు.



గాదరాడలో మహిళతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జక్కంపూడి రాజా

పూర్వ విద్యార్థుల కమిటీ సమావేశం

కంబాలచెరువు: కందుకూరి జయంతి సందర్భంగా ఎస్‌కేవీటీ ప్రభుత్వ డిగ్రీ కళాశాల పూర్వ విద్యార్థుల సంఘం కమిటీ సమావేశం ఆదివారం జరిగింది. దీనికి ప్రిన్సిపాల్ డాక్టర్ ఎబెల్ రాజబాబు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా నూతనంగా 11 మంది కమిటీ సభ్యులను ఎన్నుకున్నట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. వారందరూ కాలేజీ అభివృద్ధికి తమ సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారన్నారు. అధ్యక్షులు పి.గంగాధరరావు, కె.జగన్ మోహన్ రావు, షేక్ చాన్‌భాషా పాల్గొన్నారు.

వృద్ధురాలిని కొట్టి.. బంగారం అపహరించి..

బిక్కవోలు: బలభద్రపురం గ్రామంలోని గుర్తి తెలియని వ్యక్తి వృద్ధురాలిని కొట్టి బంగారం చోరీ చేసిన ఘటనపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై పి.బుజ్జిబాబు తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ బలభద్రపురం గ్రామానికి చెందిన సేనాపతి సత్యవతి, ఆమె కుమారుడు, కోడలుతో బలబద్రపురం కొత్తపేట ఏరియాలోని ఇంట్లో ఉంటున్నారు. అయితే కోడలు అదే గ్రామంలోని అమ్మగారి ఇంటి వెళ్లింది. కుమారుడు రైస్‌మిల్ పనిలోకి వెళ్లడంతో కేవలం ఒక్కతే ఇంట్లో రాత్రి నిద్రిస్తుండగా ఒక్కసారి శబ్దం రావడంతో వెళ్లి చూడగా ఎవరో గుర్తు తెలియని వ్యక్తి ఇంటి బీరువాను తెరవడం గమనించింది. ఆమె అరవడంతో దొంగ ఆమె నోటిలో గుడ్డలు కుక్కి మోహం మీద గుద్దుగా ఆమె పడిపోయింది. మరసటి రోజు ఆదివారం ఉదయం కోడలు ఇంటి వచ్చి చూడగా సోమ్మసిల్లి ఉన్న అత్తను లేపిందన్నారు. దీంతో ఇంటి బీరువాలో మూడు కాసులు బంగారం మంగళసూత్రాలు తాడు దొంగలించినట్లు తెలిపారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తునట్టు ఆయన తెలిపారు.

వ్యాయామంతో ఆరోగ్యం



సైకిల్ మారథాన్‌లో పాల్గొన్న విద్యార్థులు

రాజానగరం: ఆరోగ్య సంరక్షణ కోసం ప్రతి ఒక్కరూ రోజూ కొంత సమయాన్ని వ్యాయామానికి కేటాయించాలని గైట్ స్కూల్ ఆఫ్ ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.ధనరాజ్ అన్నారు. ఎన్ఎస్ఎస్ పీఓ షేక్ మీరా ఆధ్వర్యంలో క్యాంపస్‌లో ఆదివారం నిర్వహించిన సైకిల్ మారథాన్‌ను ఆయన ప్రారంభించారు. సుమారు 30 విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

త్వరితగతిన ఇళ్ల నిర్మాణాలు

రాజానగరం: జగనన్న కాలనీల్లో చేపట్టిన ఇళ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు జక్కంపూడి రాజా అధికారులకు సూచించారు. రాజమహేంద్రవరంలోని ఆయన కార్యాలయంలో గృహనిర్మాణశాఖ అధికారులతో ఆదివారం సాయంత్రం నిర్వహించిన సమావేశంలో నియోజకవర్గంలో జరుగుతున్న ఇళ్ల నిర్మాణ పనులపై సమీక్షించారు. నియోజకవర్గంలోని మూడు మండలాల్లో ఫేజ్–1లో ఉన్న 52 జగనన్న లేఅవుట్లలో జరుగుతున్న ఇళ్ల నిర్మాణాల ప్రగతిని అధికారులు వివరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ నిర్మాణాలు పూర్తయినచోట గృహస్తులకు అనువైన మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. ఫేజ్–2లో ఇళ్ల నిర్మాణ పనులకు సంబంధిత లబ్దిదారులకు అనుమతులు మంజూరు చేయాలన్నారు. సొంత స్థలం ఉండి, ఇల్లు కట్టుకునేందుకు ముందుకు వచ్చిన వారికి కూడా రుణాలు మంజూరు చేసేలా చొరవ తీసుకోవాలన్నారు. సమావేశంలో గృహ నిర్మాణ శాఖ పీడీ జి.పరశురాం, డిప్యూటీ డీఈ ఆర్‌వీ బాబు పాల్గొన్నారు.

